క్లుప్తంగా

పోతంగల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో ఆదివారం బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి యెండల లక్ష్మీనారాయణ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. యెండల మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు పార్టీ సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. అలాగే గ్రామంలోని సీనియర్ నాయకులు భజరంగ్ హన్మాండ్లు నివాసంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన పార్టీ నేతలతో కలిసి వీక్షించారు. నాయకులు నాగం సాయిలు, ప్రకాష్ పటేల్, మక్కయ్య, నాగనాథ్ పటేల్, దిగంబర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం



వేల్పూర్: అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దామని సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం అన్నారు. మండలంలోని అమీనాపూర్ గ్రామంలో ఆదివారం సత్యశోధక్ సమాజ్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయిపూలే సమాజ మార్పుకోసం, అంతరాలు లేని సమాజం కోసం పోరాడారని పేర్కొన్నారు. మహనీయుల ఆలోచన దారిలో నడచి అభివృద్ధి చెందాలన్నారు. నాయకులు రమేశ్, రాజేశ్వర్, రాజన్న, అరవింద్, బాబూరావు, అమీనాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, ఈరవేణి గణేష్, సత్యం, ఆమోస్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

అలుగుపారుతున్న పెద్దచెరువు



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ పెద్దచెరువు పూర్తిగా నిండి అలుగుపారుతోంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు అన్ని చెరువులు పూర్తిస్థాయిలో నిండగా, పెద్దచెరువు మాత్రం నిండలేదు. పెద్దచెరువుకు జక్రాన్‌పల్లి మండలం చింతలూరు పెద్దవాగు నుంచి వర్షాకాలంలో నీరు రావడానికి మాటుకాలువ ఉంది. కానీ కాలువ గైడ్‌వాల్ ధ్వసంకావడంతో నీరు సరిగా రాలేదు. ఇటీవల రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి రూ.10 లక్షల నిధుల మంజూరు చేయించి గైడ్‌వాల్‌కు మరమ్మతులు చేయించడంతో వరద నీరు పచ్చలనడ్కుడ పెద్దచెరువుకు వస్తోంది. ఎట్టకేలకు చెరువు నిండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికింద సుమారు 300 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. చెరువు నిండడంతో రబీ పంట సైతం సాగువుతుందని రైతులు పేర్కొంటున్నారు.

హామీలన్నీ నెరవేర్చాలి


బోధన్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సన్న, దొడ్డు రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. పత్తి పంట కొనుగోలుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు పత్తికి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కమ్మర్‌పల్లి: మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను ఆదివారం కాంగ్రెస్ బాల్కొండ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి పరామర్శించారు. నర్సయ్య, బుచ్చన్న, రవి, ప్రవీణ్, సంజీవ్, రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, జైడీ శ్రీనివాస్, కుందేటి శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



బోధన్‌రూరల్: బోధన్‌లో నిర్వహించనున్నదుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలకు హాజరుకావాలంటూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని దుర్గాదేవి సార్వజనిక్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనకు వారు ఆహ్వానపత్రికను అందజేశారు. తాడు మహేష్, పవన్, శ్యాం పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు?

- నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కరువు
- పట్టించుకోని అధికారులు



అద్దె భవనంలో కొనసాగుతున్న ముప్కాల్ తహసీల్దార్ కార్యాలయం

బాల్కొండ : నూతన మండలాల ఏర్పాటులో భాగంగా బాల్కొండ మండలం నుంచి బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాలుగా విభజిస్తు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈక్రమంలో నూతన మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలను సైతం ఏర్పాటు చేశారు. కానీ పలు కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఉన్నతాధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మండల పరిషత్ కార్యాలయం మాత్రం గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతుంది. తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, వ్యవసాయ శాఖ తదితర కార్యాలయాలు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. మెండోరా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలో, పోలీస్ స్టేషన్ పీహెచ్‌సీ భవనంలో కొనసాగుతుంది.

ఎంఈవోలను నియమించినా..

మొన్నటి వరకు మూడు మండలాలకు బాల్కొండ ఎంఈవోగా విధులు నిర్వర్తించిన రాజేశ్వర్ ఇన్‌చార్జిగా కొనసాగించారు. ఇటీవల ప్రభుత్వం ప్రతి మండలానికి ఇన్‌చార్జి ఎంఈవోలను కేటాయించారు. దీంతో ముప్కాల్ మండలానికి రవికుమార్, మెండోరా మండలానికి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. నియామకాలు సరే కానీ కార్యాలయాలు ఎక్కడ అనే సమస్య వచ్చి పడింది. ముప్కాల్‌లో ప్రస్తుతం ఎంఈవో కార్యాలయం కూడ అద్దె భవనం ఏర్పాటు చేస్తారా లేకా ఏదైన పాఠశాల నుంచి విధులు నిర్వర్తించేల చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించుటకు కూడ భవనం లేని పరిస్థితి ఉంది. మెండోరా మండలానికి స్థానిక పీజీ హెచ్‌ఎం ఇన్‌చార్జి కావడంతో పాఠశాల నుంచే విధుల నిర్వర్తించే అవకాశం ఉంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి వెంటనే కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

పక్కా భవనాలను నిర్మించాలి..



ప్రతి మండలంలో ఎమ్మార్సీ పక్కా భవనాలను నిర్మించాలి. కనీస వసతులు ఏర్పాటు చేయకముందే ప్రభుత్వం ఇన్‌చార్జి ఎంఈవోలను నియామించింది. పాలన సౌలభ్యం ఉంటుంది కానీ భవనాలు లేకపోతే పాలన ఎలా సాగిస్తారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సొంత భవనాలను నిర్మించాలి.

–రమేశ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

క్రీడల ప్రోత్సాహానికి మానాల ట్రస్టు చేయూత



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మానాల మోహన్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: మండలంలో క్రీడల ప్రోత్సాహానికి మానాల ట్రస్ట్ ద్వారా సహాయం అందజేస్తామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి వెల్లడించారు. కమ్మర్‌పల్లి మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన మండల అంతర పాఠశాలల క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రాబోయే ఐదు సంవత్సరాలు క్రీడల నిర్వహణ కోసం నిర్వాహకులకు రూ. 25వేలు, ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5వేలు బహుమతిగా మానాల ట్రస్టు ద్వారా అందిస్తామని ప్రకటించారు. ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల జట్టుకు రూ. 10వేలు బహుమతిగా అందజేశారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట రవి, పడిగెల ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండుగ

నవీపేట: మండల కేంద్రంలో ఆదివారం నవీపేట, ధర్యాపూర్, తడగామ వీడీసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. ఈసందర్భంగా గ్రామ దేవతల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్టించారు. అనంతరం ప్రజలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.





నవీపేటలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా బోనాల పండుగ



మంగల్‌పాడ్‌లో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

రెంజల్(బోధన్): మండలంలో ని పలు గ్రామాల్లో ఆదివారం శ్రీ మహాలక్ష్మీ బోనాల పండుగ ను గ్రామస్తులు వైభవంగా ని ర్వహించారు. రెంజల్, బోర్గాం, దూపల్లి, సాటాపూర్ గ్రామా ల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులాల వారీగా ఆయా దేవతలకు బోనాలను సమర్పించారు. గ్రామాల్లో డప్పు వాయిద్యాలతో ప్రధాన వీధుల మీదుగా బోనాల ఊరేగింపు నిర్వహించి, ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి(బోధన్): మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుచప్పుల మధ్య ఊరేగింపు నిర్వహించారు. గ్రామ శివారులో గల గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



బోర్గాంలో..

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ రూరల్: ఇందూరు జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నగరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంజి సాయన్న, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణగౌడ్, ఆంజనేయులు, రాకేష్‌రెడ్డి, రాజన్న, తుమ్మ ప్రసన్న, తులసీదాస్, కోశాధికారిగా గంగాధర్, కార్యాలయ ప్రభారీగా భరత్, యజ్ఞ ప్రభారిగా కత్తి వేదమిత్ర, యోగ విస్తారక్‌గా ఎక్కొండ ప్రభాకర్, యోగ సందేశ్ ప్రభారీగా దొండి జయ రాజ్, సంవాద్ ప్రభారిగా సుదర్శన్ గుప్తా ఎన్నికయ్యారు. ట్రస్ట్ ప్రతినిధులు నందనం కృపాకర్, గంగాధర్, బుచ్చన్న, లింబాద్రి, రంజిత్, ప్రవీణ్‌కుమార్, మురళీధర్ ఆర్య, విజయ్‌కుమార్ ఆర్య, కిషన్ తదితరులు ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి





కోటగిరిలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ కూచి సిద్దు.. హున్సాలో మాట్లాడుతున్న మందర్న రవి



రెంజర్లలో మాట్లాడుతున్న కోమటిశెట్టి గంగాధర్

బోధన్: రైతులందరికీ రూ.2లక్షల పంట రుణమాఫీని వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ హున్సా సొసైటీ మహాజన సభ తీర్మానించింది. సాలూర మండలంలోని హున్సా ప్రాథమి వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను ఆదివారం చైర్మన్ మందర్న రవి అధ్యక్షతన నిర్వహించారు. ఏడాది లావాదేవీలను కార్యదర్శి చదవగా.. సభ్యుల ఆమోదం తెలిపారు. అనంతరం పలు అంశాలపై తీర్మానం చేశారు. వైస్ చైర్మన్ కులకర్ణి వినోద్ రావు, డైరెక్టర్లు సంజీవ్ కుమార్, ఖాజాపూర్ అశోక్, రమేష్, సి ద్దార్థ్, మైసయ్య రైతులు పాల్గొన్నారు.

కోటగిరిలో..

రుద్రూర్: రైతులకు పంట రుణమాఫీ రూ.2లక్షలు త్వరగా వచ్చేలా చూడాలని కోటగిరి విండో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కోటగిరి సొసైటి మహాజన సభ ఆదివారం విండో చైర్మన్ కూచి సిద్దు అధ్యక్షతన నిర్వహించారు. సంఘంలో నిర్వహించిన ఏడాది లావాదేవీలను ఆమోదించారు. పలు అంశాలపై తీర్మానం చేశారు. బొట్టే గజేందర్, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రెంజర్లలో..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల ప్రాథమిక సహకార సంఘంలో ఆదివారం చైర్మన్ కోమటి శెట్టి గంగాధర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఏడాది లావాదేవీలను కార్యదర్శి చదవగా.. సభ్యుల ఆమోదం తెలిపారు. రైతులు రుణాల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎరువులకు ఎలాంటి ఇబ్బంది లేకుండ చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. వైస్ చైర్మన్ సంతోష్, డైరెక్టర్లు, సీఈవో గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



కమ్మర్‌పల్లి: మండల అంతర పాఠశాలల క్రీడాపోటీల్లో 8 విజయాలతో ఉత్తమ ప్రదర్శించిన శ్రీవిద్యాసాయి హైస్కూల్ విద్యార్థులను ఆదివారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. కరస్పాండెంట్ గంగారెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, పీఈటీ అజయ్, జాన్‌సుందర్, సింఫానియా, నకుల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



వేల్పూర్: వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన పడగల్ వాసి వెలుమల గంగాధర్‌ను ఆదివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు తలారి జాన్, మీసాల రాజేశ్వర్‌రావు, రాజారెడ్డి, దేవయ్య, వసంత్‌రావు, రంజిత్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రుద్రూర్/కోటగిరి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఇటీవల జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా విద్యార్థినులు విజయశ్రీ, సువేణిలపే ఎంఈవో కట్ట శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు. కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి జావెలిన్‌త్రో ఈవెంట్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులు వడిత్య శ్రీహరి, అయాన్‌ను, పీడీ సంజీవ్ కుమార్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు.

సంక్షిప్తం

విద్యార్థులకు పోటీ పరీక్ష



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ మోడల్ స్కూల్‌లో ఆదివారం తపాల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు దీన్ దయాల్ స్పర్ష్ యోజన జనరల్ నాలెడ్జ్ పోటీపరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకార వేతనం అందించనున్నారు. తపాలశాఖ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ జనార్ధన్ రెడ్డి, సిబ్బంది శ్రావణ్, కిషన్ నాయక్, విజయ్ కుమార్, సురేందర్ పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



పెర్కిట్(ఆర్మూర్): టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆదివారం ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జితేందర్ రెడ్డి కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రమదానం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆదివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, లక్ష్మణ్ శాస్త్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థపకులు గుజరాతి నివేధన్, డీజే దయానంద్, దొండి నారాయణ, ప్రేమ్‌నాథ్, కాశినాథ్, మీరాబాయి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్డియాలజిస్ట్ అజీజ్ మహ్మద్‌ను క్లబ్ సభ్యులు సన్మానించారు. చెరుకు పృథ్వీరాజ్, అంబళ్ల తిరుపతి, ద్యాగ ఉదయ్, గుర్రం విజయానంద్, సురేందర్ పాల్గొన్నారు

కోటగిరిలో వైద్యశిబిరం



రుద్రూర్: కోటగిరిలోని పోచారం కాలనీలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్, తెల్ల రవి కుమార్ యువసేన ఆధ్వర్యంలో కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. క్లబ్ ప్రతినిధులు రవికుమార్, హన్మంత్‌రావు పటేల్, కప్ప సంతోష్, స్వరూప, భీమా సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



బోధన్: పట్టణంలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి అద్దంకి ఉషాన్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుపురాణి సీతారం ఉత్తర్వులు జారీచేశారని ఆయన తెలిపారు.

ఎంఈవోకు పదవీవిరమణ సన్మానం



బోధన్/రెంజల్(బోధన్): బోధన్‌కు చెందిన గణేష్ కులకర్ణి ఇటీవల రెంజల్, నవీపేట మండలాల ఎంఈవోగా పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా బోధన్‌లో ఆదివారం ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పీఆర్టీయూ నాయకులు మోహన్ రెడ్డి, సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ చైర్మన్, కోశాధికారికి..



బాల్కొండ: బాల్కొండ వీడీసీ చైర్మన్ కుందారపు రమేష్, కోశాధికారి అరేపల్లి గంగాధర్‌లను ఆదివారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజెన్స్ సండే

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం సీనియర్ సిటిజెన్స్ సండే నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులను సన్మానించారు. పాస్టర్ ప్రబాకర్, జ్యోతిరాజ్, ఎడ్వర్డ్, పుష్పరాజ్, యసుదాస్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూలాంగ్ వాగును కాపాడండి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పూలాంగ్‌వాగును కబ్జాదారుల నుంచి కాపాడాలని తెలంగాణ మే దావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు కోరారు. ఈమేరకు ఆదివారం ఆయన పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కూడా హైడ్రా తరహాలోనే వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – దేవర (తెలుగు) - 9.30, 4.05 10.40, మత్తు వదలరా - 2 (తెలుగు) - 1.05, 7.40
- స్క్రీన్-2 – దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
- స్క్రీన్-3 – దేవర (తెలుగు) - 8.00, 11.35, 3.10, 6.45, 10.20
- స్క్రీన్-4 – సత్యం సుందరం- 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
- స్క్రీన్-2 దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
- స్క్రీన్-3 సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
- స్క్రీన్-3 మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
- స్క్రీన్ -4 సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
- లలితామహల్ దేవర పార్ట్-1(తెలుగు)
- దేవి సత్యం సుందరం (తెలుగు)
- నటరాజ్ దేవర పార్ట్-1(తెలుగు)
- విజయ్ దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్